
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 75 హైదరాబాద్ సోమవారం 06 - 11 - 2023 పేజీలు : 06 వెల : 04






## 14 మంది అభ్యర్థులతో సీపీఎం తొలి జాబితా

- అభ్యర్థుల ప్రకటన వాయిదా వేయాలని కోరిన కాంగ్రెస్ ససేమేర అన్న తమ్మినేని
- తమ్మినేనికి మాజీమంత్రి జానారెడ్డి ఫోన్
- 17 స్థానాల్లో ఒంటిరిగానే బరిలోకి సీపీఎం

హైదరాబాద్, తెలంగాణ వీణ : పొత్తుల విషయంలో కాంగ్రెస్ తో కటిఫ్ చెప్పిన సీపీఎం పార్టీ ఎన్నికల బరిలోకి ఒంటరిగా దిగుతోంది. మొత్తం 17 స్థానాల్లో పోటీ చేయాలని సీపీఎం నిర్ణయించింది. దీనిలో భాగంగా ఆదివారం నాడు 14 మంది అభ్యర్థులతో తొలి జాబితాను సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో సీపీఎం అభ్యర్థుల ప్రకటనను వాయిదా వేయాలని తమ్మినేనికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కె. జానారెడ్డి కోరారు. అయితే అలా కుదరదని, తాము బరిలోకి దిగుతున్నామని తమ్మినేని కాంగ్రెస్ నేతలకు స్పష్టం చేశారు. సీట్ల సర్దుబాటు విషయంలో కాంగ్రెస్ అనుసరించిన తీరు పట్ల తాము అసంతృప్తితో ఉన్నామని తమ్మినేని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ తో పొత్తు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం నుంచి తమ్మినేని వీరభద్రం బరిలోకి దిగుతున్నారు. మిర్యాల గూడ నుంచి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి దిగుతున్నారు. భూక్య వీరభద్రం ( వైరా నియోజక వర్గం), భారతి (సత్తుపల్లి), ఎర్ర శ్రీకాంత్ (ఖమ్మం), పాలడుగు భాస్కర్ (మధిర), కారం పుల్లయ్య ( భద్రాచలం), పిట్టల అర్జున్ (అశ్వరావు పేట), జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ), చిన వెంకులు (నకిరేకల్), నర్సింహా (భువనగిరి), మోకు కనకారెడ్డి (జనగామ), పగడాల యాదయ్య ( ఇబ్రహీపట్నం), మల్లికార్జున్ (పఠాన్ చెరు), దశరథ్ (ముషీరాబాద్) పోటీలో ఉన్నారు. కోదాడ, హుజూర్ నగర్ మరికొన్ని స్థానాలకు అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తామని తమ్మినేని తెలిపారు.

# సింగరేణి.. మన రాష్ట్ర కొంగు బంగారం



- గతంలో సింగరేణి వాట 100 శాతం మనకే ఉండేది
- కాంగ్రెస్ అసమర్థ పాలనతో సంస్థ నష్టాల్లో కూరుకపోయింది
- చేతకాని దద్దమ్మలు కేంద్ర ప్రభుత్వం వద్ద అప్పులు తెచ్చి 40 ఏండ్లు తిరిగి చెల్లించలేదు
- దీంతో కేంద్రానికి 49 శాతం వాటా పోయింది
- స్వయం పాలనలో గనుల నడకనే మార్చాం నష్టాల్లో ఉన్న సింగరేణిని లాభాల బాట పట్టించాం
- బీఆర్ఎస్ నడక ఏందో తెలుసు.... పేద ప్రజల కోసం ఎలా పనిచేస్తుందో మీకు తెలుసు
- గత పాలకులుదళితులను ఎంతసేపు అమ్మపేరు చెప్పి, బొమ్మ పేరు చెప్పి ఓటు బ్యాంకుగా మరల్చుకున్నారు.
- తమ పార్టీ అధికారంలో ఉన్నంత వరకు దళితబంధు నిరంతరాయంగా కొనసాగుతుంది.
- అమ్మఒడి వాహనాలు పెట్టి, కేసీఆర్ కిట్ పెట్టిన తర్వాత వైద్య రంగంలో దోపిడి తగ్గిపోయింది
- ఖమ్మం, కొత్తగూడం ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

ఖమ్మం, తెలంగాణ వీణ: సింగరేణి సంస్థ మన రాష్ట్ర కొంగు బంగారమని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అలాంటి సంస్థను కాంగ్రెస్ అసమర్థులు నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. పాలనకాని చేతకాని దద్ధమ్మలు కేంద్ర ప్రభుత్వం వద్ద అప్పులు తెచ్చి 40 ఏండ్లు తిరిగి చెల్లించలేదన్నారు. దీంతో కేంద్రానికి సింగరేణి నుంచి 49 శాతం వాటాను అప్పచెప్పాల్సి వచ్చిందన్నారు. లేకపోతే వందశాతం వాట రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనే ఉండేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి సింగరేణి మనుగడే ప్రశ్నార్థకంగా ఉండేదన్నారు. అలాంటి గనుల సంస్థ నడకనే తాము మార్చామన్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ అద్భుతమైన లాభాలను అర్జిస్తూ.... గణనీయమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. గనుల్లో పనిచేసే కార్మికులు సైతం ఐటి సంస్థల్లో పనిచేసే సిబ్బందికి దీటుగా జీతాలు తీసుకుంటున్నారన్నారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు, తమ చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఖమ్మం, కొత్తగూడం నియోజకవర్గాల్లో జరిగిన ప్రజాఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి 134 సంవత్సరాల చరిత్ర ఉన్నదన్నారు. తెలంగాణ వచ్చిన వెంటనే 3శాతం ఇంక్రిమెంట్ ఇచ్చామన్నారు. కంపెనీ టర్నోవర్ కాంగ్రెస్ రాజ్యంలో రూ.11 వేల కోట్లు మాత్రమే మిగతా 2లో..





## కాంగ్రెస్ అభ్యర్థులకు బీ ఫారాలు !

హైదరాబాద్, తెలంగాణ వీణ : నామినేషన్ల పర్వం మొదలైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బీ ఫారాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, విశ్వనాథ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు నిరంజన్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం గాంధీభవన్ లో కాంగ్రెస్ అభ్యర్థులకు బీ ఫారాలు అందజేశారు. కొడంగల్ నియోజక వర్గం నుంచి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి నుంచి కసిరెడ్డి నారాయణ రెడ్డి, జగిత్యాల అభ్యర్థి జీవన్ రెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గం నుంచి గద్దర్ కూతురు వెన్నెల, జూబ్లీహిల్స్ అభ్యర్థి అజారొద్దీన్, గోషామహల్ అభ్యర్థి మొగిలి సునిత, చాంద్రాయణగుట్ట అభ్యర్థి బోయ నగేష్, సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి రావి శ్రీనివాస్, నిర్మల్ అభ్యర్థి శ్రీహరి రావ్ బీ ఫారాలు అందుకున్నారు



ఎన్నికల ప్రచారం లో భాగంగా కొత్తగూడంలో బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ప్రయాణించే ప్రగతిపథం వాహనాన్ని ఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేస్తున్న దృశ్యం

## పోలింగ్ కు మిగిలింది 25 రోజులే

**చేరికలు, పొత్తులపైనే ప్రధాన పార్టీల దృష్టి**

**కాంగ్రెస్, బీజేపీ మెనిఫెస్టోలపై కొనసాగుతోన్న కసరత్తు**

**ఉత్కంఠ రేపుతోన్న కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల అసంపూర్తి జాబితా**




తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఆర్భాటం కానరావడం లేదు. గతంలో ఊరూ.. వాడా సభలు, సమావేశాలతో ప్రచారాన్ని ఉధృతలూగించిన రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచారంలో కొత్త విధానాన్ని ఎంచుకున్నారు. తమ పార్టీ అధినేతలు, కీలక నేతలు వస్తేనే తప్ప నియోజకవర్గాల్లో సభల ఏర్పాటుకు ముందుకురావడం లేదు. ఫ్లెక్సీలు.. బ్యానర్లు.. వాల్ రైటింగ్‌లకు స్వస్తి చెప్పిన అభ్యర్థులు తమదైన శైలీలో ముందుకువెళ్తున్నారు. తమ తమ నియోజకవర్గ ఓటర్లను ఆకర్శించే పనిలోపడ్డ ఎమ్మెల్యే అభ్యర్థులు సోషల్ మీడియాపైనే ఆధారపడ్డారు. ప్రత్యర్థులను విమర్శించాలన్నా.. తమ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధిని నివేదించాలన్నా సామాజిక మాధ్యమాలనే అస్త్రాలుగా మలుచుకున్నారు. వార్డు మొదలు రాష్ట్ర స్థాయి వరకు వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి తమ రోజు వారి ప్రచారాలను... ప్రజలకు తాము ఇచ్చిన హామీలను వాటిలో పోస్టు చేస్తున్నారు. మరోవైపు.. ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణల పైనా ధీటుగా స్పందిస్తూ ఓటర్లకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో ఎన్నికల సమయం దగ్గరపడుతోంది. పోలింగ్‌కు ఇంకా 25 రోజులు మాత్రమే మిగిలి ఉంది. మూడు రోజుల క్రితమే నామినేషన్ల పర్వం మొదలైంది. ఇప్పటికే రాష్ట్రంలోని 119 సెగ్మెంట్లలో అభ్యర్థులను ప్రకటించి.. ప్రచారాన్ని హోరెత్తించాల్సిన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనలో వెనకబడ్డాయి. ఇటు ఎన్నికల మెనిఫెస్టో విషయంలోనూ అంతులేని జాప్యం చేస్తున్నాయి. ప్రజలకు ఇవ్వాల్సిన హామీలపై దృష్టిసారించని ప్రధాన పార్టీలు.. మిగతా 2లో..





## ప్రియురాలిపై కత్తితో దాడి

### లవ్ బ్రేకప్ చెప్పడంతో

తెలంగాణ వీణ, హైదరాబాద్ : లవ్ బ్రేకప్ చెప్పడంతో ప్రియురాలిపై కత్తితో దాడికి పాల్పడి తాను కూడా కత్తితో పొడుచుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ ఘటన కుషాయిగూడ లో జరిగింది.. డీఏఈ కాలనీకి చెందిన మెరుగు వర్ష్ (21) మౌలాలి ఎంజే కాలనీలో నివసించే యువతి (21) ఇద్దరు చిన్ననాటి మిత్రులు. ఒకే స్కూల్లో చదువు కున్న వారు చిన్ననాటి నుంచే స్నేహంగా ఉంటూ వస్తు న్నారు. వారి స్నేహం కాస్తా ప్రేమగా మారి ప్రేమికు లయ్యారు. ప్రస్తుతం వారు కీసరలోని గీతాంజలి ఇంజి నీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఏం జరిగిందో తెలియదు కానీ అమ్మాయి లవ్ బ్రేకప్ చెప్పింది. దీం తో మనసులో కక్ష పెట్టుకున్న వర్ష్ ప్రియురాలిని చంపి తాను కూడా చనిపోవాలని పథకం వేసుకున్నాడు. తన ప్రియురాలికి ఫోన్ చేసి చివరిసారిగా ఒక్కసారి మాట్లాడుకుందా అంటూ నమ్మించి పిలిపిం చాడు. అలా ఇద్దరు కలిసి కారులో డీఏఈ కాలనీకి వెళ్లారు. కాలనీలో ఓ మూలన కారు పార్కు చేసి కారు అద్దాలు వేసుకొని మాట్లాడుకున్నారు. ఎందుకు బ్రేకప్ చెబుతున్నావంటూ కొద్దిసేపు వాదించుకున్నారు. ఈ క్రమంలోనే ఒక్కసారిగా కత్తి తీసి ప్రియురాలి, పొట్ట, మెడపై విచక్షణ రహితంగా పొడవడం మొదలుపె ట్టాడు. ఈ క్రమంలో వర్ష్ కూడా పొట్టలో పొడు చుకొని ఆత్మహత్యయత్నం చేశాడు. ఆమె కేకలు వేయ డంతో గమనించిన కాలనీవాసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది కారు వద్దకు వెళ్లి కారు అద్దాలు పగులగొట్టి కారు డోర్ తెరిచారు. వారిని స్థానిక ఎన్ఎఫ్సీ సం జీవని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందిం చారు. ఘటనపై వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఇద్దరి ప్రాణాలకు హాని లేదన్నారు.



# సింగరేణి.. మన రాష్ట్ర కొంగు బంగారం

మొదటిపేజీ తరువాయి..

ఉండగా, ప్రస్తుతం రూ. 33 వేల కోట్లకు తీసుకపోయామన్నారు. గతంలో సింగరేణి లభాలు రూ. 419 కోట్లు ఉండగా... ఇప్పుడు రూ. 2,184 కోట్లకు తీసుకెళ్లామన్నారు. అలాగే గతంలో దసరాకు కార్మికులకు 60 నుంచి70 కోట్లు మాత్రమే లాభాల్లో వాటా దక్కేదన్నారు. కానీ తమ పాలనలో ఈ దసరాకు సింగరేణి కార్మికులకు పంచినటువంటి లాభం రూ.700 కోట్లు అని కేసీఆర్ వెల్లడించారు. తెలంగాణ రాకపూర్వం 6400 ఉద్యోగాలు ఇవ్వగా, తొమ్మిదన్నరేళ్లుగా నూతనంగా 19,463 మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలు ఊడగొట్టిందే కాంగ్రెస్ యూనియన్, సీపీఎం, సీపీఐ యూనియన్ లని మండిపడ్డారు. కానీ బీఆర్ఎస్ వచ్చినాంక 15,256 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గతంలో కార్మికు లు చనిపోతే లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకునే వారని.... మన ప్రభుత్వం ఏర్పడ్డాక 10 లక్షలు ఇస్తున్నామన్నారు. డిపెండెంట్ ఉద్యోగం కార్మిక కుటుంబాలు వద్దనుకుంటే టే రూ.25 లక్షలు ఇస్తున్నామన్నారు. గృహాలకు వడ్డిలేని రుణం రూ. 10 లక్షలు ఇస్తున్నట్లు కేసీఆర్ తెలిపారు. సింగరేణి స్థలాలలో నివాసముంటున్న 22 వేల మందికి పట్టాలు ఇచ్చామన్నారు. గోదావరి ఒడ్డున జైపూరు వద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పెట్టుకున్నామన్నారు. దీని పీఎల్ఎఫ్ దేశంలోనే నెంబర్ వన్ గా ఉందన్నారు.


### అభివృద్ధిని బేరజు వేసుకోండి

50 ఏండ్లు కాంగ్రెస్ కు అధికారం ఇచ్చిరని.... బీఆర్ఎస్ కు అధికారం 10 సంవత్సరాలు అవుతుందన్నారు. అప్పటికీ ఇప్పటికీ అభివృద్ధిని గమనించాలన్నారు. తేడా గమనించాలని కేసీఆర్ సూచించారు. రాష్ట్రం వచ్చిన నాటి పరిస్థితి మీకు తెలుసన్నారు. కరెంటు ఉత్పత్తి చేసే కొత్తగూడెంలో కరెంటు కోతలు ఉండేవన్నారు. మంచినీళ్లు కూడా లభించని పరిస్థితి అన్నారు. ఇక పేదల పరిస్థితి గతి ఘోరంగా ఉండేదన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ముందుగా కరెంటు బాధ్యత తీసుకున్నామన్నారు. దీంతో ఇవ్వాల కరెంటు బాధలు లేకుండా పోయిందన్నారు. యాదాద్రి పవర్ ప్లాంటు పూర్తయితే 4 వేల మెగావాట్ల విద్యుత్ అదనంగా వస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న పోడు సమస్యను పరిష్కరించేందుకు
16,761 ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. దీని వల్ల 4500 కుటుంబాలకు లాభం జరిగిందన్నారు. వీటి కోసం ఆందోళనలు చేసిన ఆదివాసీ గిరిజనులపై కేసులు ఎత్తివేశామన్నారు. ఇచ్చిన పట్టాలకు రైతుబంధు, రైతుబీమా కల్పించమన్నారు.



### దేశంలో రావాల్సిన పరిణితి రాలేదు

ప్రజాస్వామ్యంలో రావాల్సిన పరిణితి మన దేశంలో రాలేదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పరిణితి వచ్చిన దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు. దుకే ఎలక్షన్లు వచ్చిన వెంటనే ఆగమాగం కావద్దు అని అన్నారు. ఎలక్షన్లు వచ్చిన వెంటనే బూతులు తిట్టుకోవడం, అబద్ధాలు చెప్పడం, సిగ్గు లజ్జ లేకుండా మాట్లాడటం, ఎటుపడితే అటు అబండాలు వేయడం, మోసపూరిత వాగ్దానాలు చేయడం మన దేశంలో జరిగే తంతు అని వ్యాఖ్యానించారు. నేతలు చెప్పిన మాటలు పది మందితో చర్చించాలన్నారు. ఆ తరువాతన ఓటుపై నిర్ణయం తీసుకోవాలన్నారు. దీనిని ఆగమాగం వేస్తే ఐదు సంవత్సరాల పాటు ఆగమైపోతామని కేసీఆర్ హెచ్చరించారు. ఎవరు గెలువాలని ప్రజలు కోరుకుంటారో వాళ్లు గెలిస్తేనే అదే ప్రజల గెలుపు అవుతదన్నారు. ప్రజలు గెలిచే రోజు వచ్చిన నాడు ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. ప్రతి అభ్యర్థి వెనుక ఏదో ఒక పార్టీ ఉంటదన్నారు. పార్టీ వైఖరి, నడవడిక, చరిత్ర ఏంటి ? ప్రజలకు మేలు చేసిన పార్టీ ఏ ది? చేయబోయే దేది అనే అంశాలను ఆలోచించాల న్నారు. తెలంగాణ తెచ్చిన వాడిగా తెలంగాణ సమాజం బాగుండాలనే హృదయం నిండా ఆకాంక్షతో నేను చెబుతున్నానని.



...తమాషాకు ఓటేస్తే చాలా గందరగోళం జరుగుతుందని కేసీఆర్ హెచ్చరించారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కాని పని మనం చేసుకున్నామన్నారు. నీటిని వడిసి పట్టడం వల్ల భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాలు పైకి వచ్చాయన్నారు. గతలో గోదావరి చూసి సంతోషపడే వాళ్లం కానీ చారెడు నీళ్లు రాకపోయేవన్నారు. సీతారామ ప్రాజెక్టును 75 శాతం పూర్తయింది. దీనికి నేనే వచ్చి ప్రారంభం చేస్తానని అన్నారు.

### బీఆర్ఎస్ ఉన్నదే తెలంగాణ సమాజం కోసం

బీఆర్ఎస్ ఉన్నదే తెలంగాణ సమాజం కోసమని కేసీఆర్ అన్నారు. తమ పదేళ్ల పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు ఏనాడు నల్లబ్యాడ్జీలు ధరించలేదన్నారు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని అన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా పీఆర్సీ అమలు చేస్తున్నామన్నారు.అన్ని వర్గాల ప్రజలు ఏకతాటిమీద ముందుకు సాగుతున్నామన్నారు.సీతారామ ప్రాజెక్టు పూర్తయితే కరువు అనేది మనకు రానే రాదన్నారు. కొత్తగూడెం బంగారు తునక అవుతదన్నారు. ఎన్నికల తర్వాత ఇక్కడకే వచ్చి సమీక్షలు చేస్తానని కేసీఆర్ అన్నారు. అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.





## వెలమలకు ముఖ్య మంత్రి పెద్ద పీట



తెలంగాణ వీణ,ఏపీ బ్యూరో :నవంబరు 5:వెలమలకు ముఖ్య మంత్రి పెద్ద పీట వేసారని వెలమ సామజిక వర్గ ప్రజలు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి రుణపడి ఉంటామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఘంట పద్మ శ్రీ తెలిపారు. ఆదివారం ఏలూరు లోని చలసాని గార్డెన్స్ లో ఉమ్మడి పచ్చిమ గోదావరి జిల్లా లొని వేలమా సామాజిక వర్గ ప్రజల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా పాల్గొన్న చైర్మన్ పద్మ శ్రీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తనను చైర్ పర్సన్ చేసారని అజన్మాంతం రుణ పది ఉంటామన్నారు. వేలమలకు రాజకీయం గా ఎమ్మెల్యే, ఎంపీలు మున్సిపల్ చైర్మన్ లు జిల్లా పరిషత్ చైర్మన్ లు ఇచ్చిన ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పార్టీలకు అతీతంగా ఎవరికి ఏపని ఉన్న తనను సంప్రదించాలని చెప్పారు. జిల్లాలో 2.5 లక్షల కు పైగా వెలమలు ఉన్న తమ ఉనికిని చాటడం లో వెనుక బడి ఉన్నట్లు తెలిపారు, మనకి సాయం చేసే గుణం తప్ప ఎవరికీ హాని చేసే మనస్తత్వం ఉండదన్నారు, జిల్లా లోని వెలమలకు సంగీయుఅంతా ఐక్యంగా ఉండాలని, ఐక్యంగా ఉంటె ఏదైనా సాదించ వచ్చునన్నారు. నవరత్నాలు చైర్మన్ అంకం రెడ్డి నారాయణ మూర్తి మాట్లాడుతూ వెలమల ఉన్నికిని చాటుకోవడానికి విద్య వైద్య రంగాల్లో ముందుకు వెళ్ళాలని తెలిపారు. రాజకీయ రంగాల్లో మరింత మందికి అవకాశం అందించేందుకు నాయకులూ కృషి చేయాలనీ తెలిపారు. పెద్ద స్తాయిలో ఉన్న నాయకులు క్రింది స్తాయిలో ఉన్నవారికి చేయూత అందిచాలని తెలిపారు. ఎవరికీ ఏ అవసరం ఉన్న తన వద్దకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీసీ సెల్ అద్యక్షుడు గంట ప్రసాద రావు మాజీ మంత్రి మరడాన రంగారావు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు కిలాడీ జ్యోతి దుర్గారావు, కొరుపూరి సత్యవతి నాగేశ్వర రావు, భీమవరపుపాపారావు , పెదపాడు మండల వైస్ ప్రెసిడెంట్ రెడ్డి స్వర్ణ కుమారి గుణుపూరు శ్రీను, నౌదు అప్పారావు, అర్నేపల్లి అప్పారావు కర్రి హిమ భిందు రెడ్డి ధనంజయ, బల్ల

# పోలింగ్ కు మిగిలింది 25 రోజులే




మొదటిపేజీ తరువాయి..

ఇంకా చేరికలు.. పొత్తులు.. మద్దతు విషయంలో ఇతర పార్టీలపై ఆధారపడ్డాయి. పోలింగ్ సమీపిస్తొన్నా కొద్దీ. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో కొనసాగుతోన్న చేరికలు.. చిన్న పార్టీల మద్య పొత్తులు.. మద్దతు అంశాలు తెలంగాణ రాజకీయాలను రసవత్తరంగా మార్చాయి. దీంతో ఏ నాయకుడు.. ఏ సమయంలో.. ఏ పార్టీ కండువా కప్పుకుంటాడు..? ఏ పార్టీ ఏ పార్టీకి మద్దతు తెలుపుతుంది..? పొత్తును విరమించుకుంటుంది..? అనే ఆసక్తి నెలకొన్నది. పార్టీల వారీగా విశ్లేషిస్తే.. ఇతర పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించిన అధికార బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టోనూ ప్రకటించింది. ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన ఆ పార్టీ అధినేత కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగుతోన్న ఆశీర్వాద సభల్లో పాల్గొంటున్నారు. మరోవైపు.. రెండు జాబితాల్లో వంద మంది అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్.. మిగిలిన 19 స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో తర్జనభర్జనపడుతోంది. అయితే.. గత రెండు నెలలుగా సీపీఐ, సీపీఎంతో జరిపిన పొత్తు చర్చల్లో సీట్ల సర్దుబాటు కొలిక్కిరాలేదు. ఇరు పార్టీలకు కేటాయించే సీట్లు సర్దుబాటు తర్వాత మిగిలిన స్థానాల్లో తన అభ్యర్థులను ప్రకటించాలని భావించిన కాంగ్రెస్ 19 స్థానాలను పెండింగ్ లో పెట్టింది. మరోవైపు ఇన్నాళ్లూ వేచి చూసి 17 స్థానాల్లో పోటీకి సిద్ధమైన సీపీఎం ఆదివారం 14 స్థానాలకు అభ్యర్థులనూ ప్రకటించేసింది. సీపీఐ మాత్రం ఒక్క కొత్తగూడెం సీటుతోనే సరిపెట్టుకున్నట్లు సమాచారం. దీంతో కొత్తగూడెం మినహా.. మిగిలిన 18 స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తును దాదాపు పూర్తి చేసింది. ప్రచార విషయానికి వస్తే.. ఇప్పటికే ప్రకటించిన ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్లనే నమ్ముకున్న హస్తం వాటిపైనే విస్తృత ప్రచారం నిర్వహిస్తోంది. మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో పార్టీ ఎన్నికల ప్రణాళిక దాదాపు సిద్ధమైంది. మరో వారం రోజుల్లో మేనిఫెస్టోను ప్రకటించే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు భిన్నంగా ముందుకు వెళ్తోన్న బీజేపీ రాష్ట్రంలో అత్యధిక ఓట్లు కలిగిన బీసీ సామాజిక వర్గ ఓటర్లను ఆకర్శించే పనిలో పడింది. ఈ మేరకు ఈ నెల 7న ఎల్బీ స్టేడియంలో జరగనున్న బహిరంగ సభకు ప్రధాని మోడీ హాజరుకానున్నారు. మరోవైపు.. జనసేన తో 11 సీట్ల ఒప్పందంతో పొత్తు కుదుర్చుకున్న బీజేపీ ఇప్పటి వరకు 88 స్థానాల్లో తన అభ్యర్థులను ప్రకటించింది. మరో 20 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఇదీలా వుంటే నేడో రేపో మిగిలిన అభ్యర్థులను ప్రకటించాలని భావిస్తున్న బీజేపీ.. ఈ నెల 12 లేదా 13న మెనిఫెస్టోను విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. కాగా తెలంగాణ జనసమితి, సీపీఐ, వైఎస్సార్టీపీ.. కాంగ్రెస్ కూటమిలో ఉంటే.. ఎంఐఎం బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతోంది. ఇటు బీజేపీతో జనసేనా జతకలిసింది. బీఎస్పీ, సీపీఎం పార్టీలు మాత్రం ఒంటరిగా బరిలో దిగుతోంది.

### చివరి వరకూ చేరికలు..!

ఎన్నికల వేళ ప్రచారంపై దృష్టిసారించాల్సిన ప్రధాన పార్టీలు.. చేరికలపై స్పెషల్ ఫోకస్ పెట్టాయి. ఇతర పార్టీల్లో ఉన్న అసంతృప్తుల గురించి ఆరా తీస్తూనే.. వారిని తమ పార్టీలోకి చేర్పించుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ అసంతృప్త నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కసిరెడ్డి నారాయణ రెడ్డి, కూచుపల్లి దామోదర్‌రెడ్డి, వేములవీరేశం, జగదీశ్వర్ గౌడ్, మైనంపల్లి హన్మంతరావు అలాగే బీజేపీకి చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డిపై కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ ఫలితానిచ్చింది. ఇటు కాంగ్రెస్ అసంతృప్త నేత పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, నాగం జనార్ధన్ రెడ్డి, వి. విష్ణువర్ధన్ రెడ్డి, ఎర్ర శేఖర్ తో పాటు బీజేపీకి చెందిన రాకేశ్ రెడ్డి, టీడీపీకి చెందిన మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. బీఆర్ఎస్‌కు చెందిన బోథ్ సిట్టింగ్ ఎమ్మెల్యే సోయం బాపురావు బీజేపీలో చేరారు. కాగా పోలింగ్ వరకు చేరికల పర్వాన్ని కొనసాగించాలని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి.



# ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధ గా ఉండాలని

వైద్య వృత్తి కే వన్నె తెచ్చే.. వైద్య వృత్తి కే వన్నె తెచే విధంగా దేశ వ్యాప్తంగా వైద్య విద్యా రంగం లో అత్యంత అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య ను విద్యార్దులకు అల్లూరి సీతారామరాజు అకాడమి ఆఫ్ మెడికల్ సైన్స్ స్ అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని యు హెచ్ ఎస్ మాజీ వైస్ ఛాన్స్ లర్ డాక్టరు ఐ వి రావు అన్నారు.అల్లూరి సీతారామరాజు అకాడమి ఆఫ్ మెడికల్ సైన్స్ స్ వార్షికోత్సవ కార్యక్రమా న్ని స్థానిక కళాశాల గ్రౌండ్ లో శనివారం ఘనంగా జరిగింది.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్య పరి రక్షణ లో నిష్ణాతులైన ప్రతిభ కల్గిన డాక్టర్లు అవసరత ఉందన్నారు.దానికి ఆశ్రమం ఎంతో కృషి చేస్తుందనీ అన్నారు .విశిష్ట అతిథి నైనా జై స్వాల్ మాట్లాడుతూ నిష్ణాతులైన డాక్టరు లను ముందు తరాలకు నిజంగా ఉపయోగపడే విధం గా ఆశ్రమ కళాశాల అందిస్తుందని అన్నారు.కళాశాల చైర్మన్ గొకరాజు గంగరాజు మాట్లాడుతూ నాణ్యత తో కూడిన వైద్య విద్యను ఇక్కడ బోధన చేస్తున్నామని తెలిపారు.అనుభవం కూడిన వైద్య నిపుణులు విద్యా బోధన చేస్తున్నారని అన్నారు.అన్ని రకాల వసతులు,అత్యాధిక టెక్నాలజీ ద్వారా ప్రయోగాత్మక విధానం ద్వారా అనేకానేక విదాలుగా విద్యాభ్యాసం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరమైన ప్రాంగణం లో మంచి ప్రమాణాలతో కూడిన వైద్య విద్య ను విద్యార్థులకు అందిస్తూ ముందు తరాలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించడం జరుగుతుంది అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ క్యాంపు లు నిర్వహించి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తున్నామన్నారు.ఆరోగ్య భద్రతను కాపాడుతూ ప్రభుత్వం చేస్తూన్న వైద్య రంగం లో బాగస్వామి గా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధ గా ఉండాలని ఉన్నత స్థాయి ప్రమాణాలతో వైవిధ్యం గల డాక్టరులూ గా ఎధగాలని సొసైటీ డైరెక్టర్ గోకరాజు రతీదేవి అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ హనుమంత రావు,కళాశాల అధ్యాపకులు, విద్యార్దులు ,తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వచ్చిన అతిది లకు స్వాగత సుమాలు తెలిపారు.విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని ఆకట్టుకున్నాయి.



తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా...



# ఆంధ్రప్రదేశ్



## పురందేశ్వరిపై మంత్రి పెద్దిరెడ్డి ఫైర్

తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : పురంధేశ్వరి టీడీపీ గౌరవాధ్యక్షురాలిగా పని చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు తరపున ఆమె మాట్లాడితే ఇబ్బంది లేదని, అయితే వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. రాష్ట్రంలో డిస్టిలరీలన్నీ చంద్రబాబు మంజూరు చేసినవేనన్నారు. మద్యంపై చంద్రబాబుతో పురంధేశ్వరి మాట్లాడితేనే మంచిదన్నారు.


విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్లను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం ప్రారంభించారు. నియోజకవర్గంలో రూ.40 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గక ఇంఛార్జ్ దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ‘ఏపీ ప్రయోజనాలు కోసం మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి’



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా పలాసలో సామాజిక సాధికార బస్సు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా టెక్కలిలో కృష్ణదాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ అనేక విప్లవాత్మక నిర్ణయాలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకుందన్నారు.ప్రభుత్వం కొత్తగా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తోంది. అండగా జగనన్న ఉన్నారనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసం మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి'' అని కృష్ణదాస్ పిలుపునిచ్చారు.

## డీపీ హయాంలోనే పేద కళాకారులకు మేలు




తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : తెలుగుదేశం ప్రభుత్వంలో పేద కళాకారులను ఆదుకోవడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. బాపూజీ కళామందిర్ రెండో రోజు రాష్ట్రస్థాయి నాటికి పోటీల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లక్ష్మీదేవి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పేద కళాకారులకు టిడ్కో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించామని, అయితే ప్రభుత్వం మారడంతో వాటిని ఇవ్వలేకపోయామని తెలిపారు. ఎన్టీఆర్, చంద్రబాబు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడే కళాకారులకు పింఛన్లు, సంక్షేమ కార్యక్రమాలు అ మలు చేశారన్నారు. మళ్లీ తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే పేద కళాకారులకు ఇళ్లు మంజూరు చేయడానికి ప్రతిపాదన చేస్తానని తెలిపారు.

## జగన్ చేతిలో మోసపోయిన వారికోసం పోరాటం చేస్తాం



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : సీఎం జగన్ చేతిల్లో మోసపోయిన పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామా నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన పాలకొల్లు లో మీడియాతో మాట్లాడుతూ.. జగన్ కళ్లు తెరిపించేలా ఈ నెల 15న పాలకొల్లులో టిడ్కో ఇళ్లు పేదలకు అందజేస్తామని చెప్పారు. సెంటు భూమి లబ్ధిదారులతో వంటా వార్పు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. టీడీపీ హయాంలో 90 శాతం టిడ్కో ఇళ్లు నిర్మాణం పూర్తయ్యాయని ఆయన స్పష్టం చేశారు. మిగతా పనుల్ని పూర్తి చేసి వైసీపీ ప్రభుత్వం పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని నిమ్మల ఆరోపించారు. వారందరికి న్యాయం జరిగే వరకు టీడీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు.

## పుంగనూరులో దళితనేతపై చిత్రహింసలు హేయనీయం



తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : పుంగనూరులో దళితనేతపై చిత్రహింసలు హేయనీయమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఆదివారం నాడు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. ‘‘రాజ్యహింసను ఆపి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి. ఆంధ్రప్రదేశ్‌లో పోలీసులు వైసీపీ ప్రైవేటు సైన్యంలా మారిపోయి ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలపై తీవ్రమైన అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. ప్రత్యేకించి పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆటవిక పాలన సాగిస్తున్నారు. ఎలాంటి కేసులేని టీడీపీ దళిత నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణను కల్లూరు సీఐ కత్తి శ్రీనివాసులు అక్రమంగా నిర్బంధించడమే గాక చేతులు వెనక్కి కట్టి, నోట్లో గుడ్డలు కుక్కి చిత్రహింసలకు గురిచేయడం తాలిబాన్ రాజ్యాన్ని గుర్తుకు తెస్తోంది.



## గుండెపోటుతో ఆర్మీ జవాన్ మృతి

తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : ఉద్దానం గోపినాఉథపురం పంచాయతీ మెళియాపుట్టి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బచ్చల బాపూజీ (29) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు ఉదయం తన స్వగృహంలో అకస్మాత్తుగా కుప్పకూలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాపూజీ గత ఐదేళ్లుగా ఆర్మీలో సిగ్నల్ డిపార్టుమెంట్‌లో సిపాయిగా పనిచేస్తున్నాడు. దసరా పండగకు సెలవులపై వచ్చిన ఆయన మృతి చెందడంతో తల్లిదండ్రులు రాజులమ్మ, మల్లేశ్వర రావు బోరున విలపిస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే బాపూజీ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు గాలిలో మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవ వందనం చేశారు.



## వైసీపీ అరాచకాలకు ముగింపు పలకాలి

తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో : అధికార వైసీపీ అరాచకాలకు రానున్న ఎన్నికల్లో ము గింపు పలికి టీడీపీని గెలిపించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష కోరారు. చిననీలావతిలో శనివారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యా రెంటీ కార్యక్రమం జనసేన–టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైకో పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. టీడీపీ అధినేత చంద్రబాబును మళ్లీ సీఎం గా చేస్తేనే ప్రజల భవిష్యత్‌కు భరోసా కలుగుతుందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, పార్టీ మండల అధ్యక్షుడు కుత్తుమ లక్ష్మణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పి.విఠల్, నాయకుడు కిక్కర ఢిల్లీరావు, జనసేన నాయకులు సంతోష్ పండా, మజ్జి భాస్కరరావు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

## విలువలు లేని తమకే ఇది సాధ్యం పవన్!

తెలంగాణ వీణ , ఎపిబ్యూరో : రోజుకో మాట, పూటకో వేషం వేసే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై మంత్రి అంబటి రాంబాబు సెటైర్లు వేశారు. ఏపీలో చంద్రబాబు జట్టు కట్టిన పవన్.. తెలంగాణలో బీజేపీతో అంటగాకటాన్ని అంబటి ప్రధానంగా ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు.‘విలువలు లేని తమకే ఇది సాధ్యం’ అంటూ ఎద్దేవా చేశారు మంత్రి అంబటి.ఇందుకు తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డితో ఉన్న ఫోటోను, ఏపీలో చంద్రబాబుతో కలిసి ఉన్న ఫోటోను అంబటి తన ఎక్స్(ట్విటర్) అకౌంట్‌లో పోస్ట్ చేశారు.







## కార్తీక మాసంలో శ్రీశైలం వెళ్లే భక్తులు ఈ విషయం తెలుసుకోండి

శ్రీశైలం కార్తీక మాసోత్సవాలకు సిద్ధం అవుతోంది.. శ్రీశైలంలో నవంబర్ 14వ తేదీ నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శని, ఆది, సోమ వారాల్లో భక్తులందరికి శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి అందుకు తగినట్లుగా శ్రీశైలం రావాలని ఆలయ ఈవో పెద్దిరాజు సూచించారు. కార్తీకమాసంలో శ్రీశైలం వెళ్లే భక్తులకు ముఖ్యమైన గమనిక. శ్రీశైల మహాక్షేత్రంలో కార్తిక మాసమంతా అభిషేకాలు రద్దు చేసినట్లు దేవస్థానం ఈవో పెద్దిరాజు తెలిపారు. ఈనెల 14 నుంచి డిసెంబరు 12 వరకు కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పర్వదినాలు, సెలవు రోజుల్లో అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు కార్తీక మాసంలో గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు, వృద్ధ మల్లికార్జున స్వామి ఆర్జిత అభిషేకాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శని, ఆది, సోమవారాల్లో మల్లికార్జున స్వామి అలంకార దర్శనం మాత్రమే ఉంటుందన్నారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు రోజుకు నాలుగు విడతలుగా రూ.500 స్పర్శ దర్శనం టిక్కెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. స్పర్శ దర్శనం టిక్కెట్లను దేవస్థానం మొబైల్ యాప్ ద్వారా పొందాల్సి ఉంటుందన్నారు. ఆర్జిత రుద్రహోమం, చండీహోమాలను రోజుకు రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఈవో సూచించారు. శ్రీశైలం వచ్చే భక్తులకు కార్తీక మాసంలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా అన్ని అవసరమైన




సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఈవో ఆదేశించారు. కార్తీక దీపారాధన భక్తులకు ఆలయ ఉత్తర మాడ వీధిలో భక్తులు దీపాలు వెలిగించుకోవాలన్నారు. కార్తీక దీపారాధనకు భక్తులకు ఆలయ ఉత్తర మాడవీధిలో ఏర్పాటు చేయనున్నారు.. 27వ తేదీన కార్తీక పౌర్ణమి అయిన 26న పౌర్ణమి ఘడియలు రావడంతో కృష్ణమ్మకు పుణ్య నదిహారతి, సారే సమర్పణ, జ్వాలతోరణం నిర్వహించాలని నిర్ణయించారు.

# దాచిన సొమ్ము ఉచిత రేషన్‌కు ఇచ్చాం



తెలంగాణ వీణ , జాతీయం : పీఎం గరీబ్ యోజన'ను మరో ఐదేళ్ల పొడిగించనున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. డిసెంబర్‌తో ఈ పథకం పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ పేద ప్రజల బాధ తమకు బాగా తెలిసినందున డిసెంబర్ తర్వాత కూడా వచ్చే ఏదేళ్లు ఉచిత రేషన్ గ్యారెంటీ తిరిగి ఇవ్వాలని తాము నిర్ణయించామని ప్రధాని చెప్పారు. మధ్యప్రదేశ్ లోని సియోనిలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, బీజేపీ గెలువబోతోందన్న గ్యారెంటీ ప్రజలు ఇస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. మధ్యప్రదేశ్‌లో సుపరిపాలన, అభివృద్ధి కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ ఉంటే భరోసా ఉంటుందని, బీజేపీ ఉంటే వికాశం ఉంటుందని, బీజేపీ ఉంటే భవిష్యత్తు బాగుంటుందని యావత్ రాష్ట్రం అనుకుంటున్నట్టు చెప్పారు.



## ఆస్ట్రేలియాలో దుమ్ము రేపుతున్న 'గులాబీల జెండాలే రామక్క' పాట : వీడియో

తెలంగాణ వీణ , అంతర్జాతీయం : ఇటీవలే తెలంగాణాలో బాగా ప్రాచుర్యం పొందిన 'గులాబీల జెండాలే రామక్క పాట నేడు ఖండాలు దాటి విదేశాల్లో కూడా మారు మోగుతున్నది. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాలని కాంక్షిస్తూ తమ మద్దతు తెలుపుతున్నారు. రీల్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి హల్‌చల్ చేస్తున్నారు. సోషల్ మీడియా మొత్తం 'గులాబీల జెండాలే' పాట ట్రెండ్ నడుస్తుందని, అందుకే మెల్బోర్న్, బ్రిస్బేన్, సిడ్నీ నగరాల్లో వినూత్నంగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతగా అందరూ ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి తెలిపారు.




## బాంబు పేల్చిన బీజేపీ నేత..

తెలంగాణ వీణ , జాతీయం : రాష్ట్రంలో కాంగ్రేసకు చెందిన సుమారు 50 మంది ఎమ్మెల్యేలు తమ పార్టీ అధిష్టానం పెద్దల టచ్‌లో ఉన్నారని, ఏ క్షణంలో అయినా కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలే అవకాశం ఉందని మాజీ మంత్రి, బీజేపి సీనియర్ నేత మురుగేష్ నిరాణి సరికొత్త బాంబు పేల్చారు. విజయపురలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రస్తుతం మూడు, నాలుగు గ్రూపులుగా చీలి పోయిందని, సీఎం పదవి విషయంలో ఆ పార్టీలో అసంతృప్తి తారస్థాయికి చేరుకుందని వ్యాఖ్యానించారు. మంత్రి పదవులు దక్కని సు మారు రెండు డజన్ల మందికి పైగా కాంగ్రెస్ ఎ మ్మెల్యేలు బీజేపి అధిష్టానంతో మాట్లాడుతున్నారని, సరైన సమయయంలో వీరి పేర్లను ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

## డీకే శివకుమార్ సీఎం అయితే మద్దతిస్తాం..



తెలంగాణ వీణ , జాతీయం : ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయితే తమ పార్టీ మద్దతునిస్తుందని మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామి ప్రకటించారు. శనివారం జేడీఎస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రేపు డీకే శివకుమార్ సీఎం అయితే జేడీఎస్ కు చెందిన 19 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఇదే సందర్భంలోనే రాష్ట్రంలో టీసీఎం, డీసీఎం పాలన సాగుతోందని ఎద్దేవా చేశారు. టెంపరరీ చీఫ్ మినిస్టర్ (టీసీఎం), డూప్లికేట్ చీఫ్ మినిస్టర్ (డీసీఎం) అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 2018లో స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో కాంగ్రెస్, జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వ సారథిగా కుమారస్వామి వ్యవహరించారు. ఏడాదిన్నర తర్వాత కాంగ్రేసకు చెందిన 14 మంది, జేడీఎస్ కు చెందిన ముగ్గురితో కలిపి 17 మంది ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయడంతో సర్కారు పతనమైన విషయం తెలిసిందే.



## బీజేపీ ముడుపులు తీసుకుని తప్పు ఇంకొకరిపై గెంటుతోంది

తెలంగాణ వీణ , జాతీయం : మహదేవ్ యాప్ స్కామ్ లో తన ప్రమేయం ఉందంటూ బీజేపీ చేసిన ఆరోపణలను ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ తిప్పికొట్టారు. యాప్ ప్రమోటర్ల నుంచి బీజేపీ నేతలు ముడుపులు తీసుకున్నందునే ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, యథాప్రకారం యాప్ కార్యక్రమాలు నడుస్తున్నాయని ప్రత్యారోపణలు చేశారు. ఆదివారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, బీజేపీ నేతలు స్వయంగా ఈ స్కామ్‌లో ఉన్నారని, కాంగ్రెస్‌పై నిందారోపణలు చేస్తున్నారని చెప్పారు.

### విశాఖ-విజయవాడ మధ్య వారం రోజుల పాటు

## సింహాద్రి ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లు రద్దు



విజయవాడ- విశాఖపట్నం మధ్య నడిచే పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు రద్దు చేశారు. విజయవాడ డివిజన్ పరిధిలోని ఈ రెండు నగరాల మధ్య ఉన్న రైలు మార్గాన్ని ఆధునీకరిస్తున్న నేపథ్యంలో రైళ్లను రద్దు చేసినట్టు తెలిపారు. నవంబరు 6 నుంచి 13 వరకూ రద్దు చేసిన రైళ్ల వివరాలను అధికారులు వెల్లడించారు. అలాగే, దీపావళి పండగకు ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. విజయవాడ డివిజన్ పరిధిలో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. భద్రతా పరమైన ఆధునికీకరణ పనుల కారణంగా రైళ్లను రద్దు చేసినట్టు వాల్తేరు సీనియర్ డీసీఎం ఏకే త్రిపాఠి తెలిపారు. నవంబరు 6 నుంచి 12వ తేదీ వరకు గుంటూరు-విశాఖ (17239) సింహాద్రి ఎక్స్‌ప్రెస్, రాజమండ్రి- విశాఖ (07466) మెమూ, విశాఖ- రాజమండ్రి (07467) మెమూ రద్దయ్యిందని చెప్పారు. అలాగే, ఈనెల 7 నుంచి 13వ తేదీ వరకు విశాఖ- గుంటూరు (17240) సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను కూడా రద్దు చేసినట్లు ఆయన ప్రకటించారు. అలాగే, దీపావళి పండగ నేపథ్యంలో పలు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటం వల్ల చెన్నె సెంట్రల్-భువనేశ్వర్ మధ్య ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు సీనియర్ డీసీఎం తెలిపారు. ఎంజీఆర్ చెన్నె సెంట్రల్- భువనేశ్వర్ (06073) ప్రత్యేక రైలు నవంబరు 13, 20, 27 తేదీల్లో రాత్రి 11.45 గంటలకు చెన్నెలో బయలుదేరి మర్నాడు ఉదయం 11.15 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అనంతరం 11.20 గంటలకు ఇక్కడ నుంచి బయలుదేరి సాయంత్రం 6 గంటలకు భునేశ్వర్‌కు చేరుకుంటుందని అన్నారు. భువనేశ్వర్- చెన్నె సెంట్రల్ (06074) ప్రత్యేక రైలు నవంబరు 14, 21, 28 తేదీల్లో రాత్రి 9 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరుతుందని వివరించారు. అలాగే, సూరత్-బ్రహ్మపుర (09069) ప్రత్యేక రైలు నవంబరు 8, 15, 22, 29, డిసెంబరు 6, 13, 20, 27 తేదీల్లో మధ్యాహ్నం 2.20గంటలకు సూరత్‌లో బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో బ్రహ్మపుర-సూరత్ (09070) ప్రత్యేక రైలు నవంబరు 10, 17, 24, డిసెంబరు 1, 8, 15, 22, 29 తేదీల్లో తెల్లవారుజామున ఉదయం 3.30 గంటలకు బ్రహ్మపురలో బయలుదేరి.. ఉదయం 7.10గంటలకు పెందుర్తికి, 8.20గంటలకు దువ్వాడకు చేరుకుంటుందన్నారు.



## మంత్రులూ.. జాగ్రత్త.. నోరు తెరవద్దు...

తెలంగాణ వీణ , జాతీయం : నాయకత్వ మార్పుతో పాటు రాజకీయ అంశాలపై మంత్రులు ఎవరూ నోరు తెరవద్దు అంటూ ముఖ్యమంత్రి సిద్దరామయ్య హెచ్చరించారు. గడిచిన వారం రోజులుగా ముఖ్యమంత్రి పదవిపై సాగుతున్న వ్యాఖ్యలకు చెక్ పెట్టాలనే ఉద్దేశ్యంతోనే కావేరి అతిథి గృహంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కావేరి అతిథి గృహంలో కొత్తగా నిర్మించిన మీటింగ్ హాల్‌ను సీఎం సిద్దరామయ్య దగ్గరుండి మరీ డీసీఎం డీకే శివకుమార్ ద్వారా ప్రారంభించారు. తర్వాత బ్రేక్‌ఫాస్ట్ ముగించి సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో రాజకీయ అంశాలపై ఎవరికి వారుగా మాట్లాడి గందరగోళం చేయకండి అంటూ డీసీఎం డీకే శివకుమార్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

### రాష్ట్రంలో కులగణన, గ్యాస్ సిలెండర్‌పై

## రూ.500 సబ్సిడీ

తెలంగాణ వీణ , జాతీయం :కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కులగణన జరిపిస్తామని, గ్యాస్ సిలెండర్లపై రూ.500 సబ్సిడీ ఇస్తామని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ హామీ ఇచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టో ను ఆదివారంనాడు ఆయన విడుదల చేశారు. 'భరోసాక ఘోషనా పాత్ర 2023-2028' పేరుతో కాంగ్రెస్ మేనిఫెస్టోను రాష్ట్రంలోని ఆరు ప్రాంతాల నుంచి విడుదల చేశారు. రాయపూర్, జగదల్‌పూర్, బిలాస్‌పూర్, అంబికాపూర్, కవర్ధాల్లో ఈ మేనిఫెస్టో విడుదల చేయగా, రాజ్‌నంద్‌గావ్‌లో సీఎం, రాయపూర్‌లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుమారి సెల్జా రిలీజ్ చేశారు.

### కీలక నిర్ణయం తీసుకున్న ఇంటెల్‌ఇకపై

## భారత్‌లోనే లాప్‌టాప్‌ల తయారీ



ఇండియాలోనే లాప్‌టాప్‌ల తయారీ దిశగా ఇంటెల్ అడుగులు వేస్తోంది. ఇందుకోసం 8 స్థానిక కంపెనీలతో జత కట్టింది. ఈ సంస్థలను అవసరమైన సాంకేతిక సాయం చేయనుంది. ప్రముఖ టెక్ దిగ్గజం ఇంటెల్ (Intel) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భారత్‌లోనే లాప్‌టాప్‌ల తయారీని ప్రోత్సహించనుంది. ఈ క్రమంలో.. భారత్‌లోని ఎనిమిది స్థానిక కంపెనీలతో జత కట్టింది. ఈ ఒప్పందం ప్రకారం.. ఆయా సంస్థలకు ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ సర్వీసెస్ (ఈఎంఎస్), ఒరిజినల్ డిజైన్ మాన్యుఫాక్చరర్లతో ఎంట్రీ లెవల్ ల్యాప్‌టాప్‌ల తయారీకి అవసరమైన టెక్నాలజీని 'ఇంటెల్' షేర్ చేసుకుంటుంది. అంతే కాకుండా.. ల్యాప్‌టాప్‌ల తయారీలో క్వాలిటీ కంట్రోల్, ప్రొడక్ట్ బెంచ్ మార్క్ కాపాడే విషయంలోనూ అవసరమైన తోడ్పాటును అందిస్తుంది. తద్వారా 'మేకిన్ ఇండియా' ప్రాజెక్టుకు ఇంటెల్ మరింత ఊతమివ్వనుంది. ఇంటెల్ సంస్థతో జత కట్టిన దేశీయ కంపెనీల్లో.. భగవతీ ప్రొడక్ట్స్, డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా, కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్, ఆప్టిమస్ ఎలక్ట్రానిక్స్, పనాచే డిజిటల్ లైఫ్, స్మైల్ ఎలక్ట్రానిక్స్, సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ, వీవీడీఎన్ టెక్నాలజీ కంపెనీలు ఉన్నాయి. బీఎస్ఎన్ఎల్ దీపావళి ధమాకా.. సూపర్ రీఛార్జ్ ప్లాన్స్ బెనిఫిట్స్ ఇవే..!) వీటిలో పనాచే డిజిటల్ లైఫ్, కేన్స్ టెక్నాలజీ, సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ తొలిసారి భారత్‌లో ల్యాప్‌టాప్‌ల తయారీలోకి ఎంటరవుతున్న సంస్థలు కావడం గమనార్హం. ఇంటెల్ తీసుకున్న నిర్ణయంపట్ల కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. త్వరలో మరిన్ని సంస్థలు మేకిన్ ఇండియా దిశగా అడుగులు వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటెల్ తాజా నిర్ణయం ప్రభుత్వం చేపట్టిన మేక్-ఇన్-ఇండియా ప్లాన్‌కు నెల గ్యాప్‌లో రెండవ ప్రధాన ప్రోత్సాహం కావడం విశేషం. అక్టోబర్‌లో.. గూగుల్ భారతదేశంలో తన తాజా ఫ్లాగ్‌షిప్ పిక్సెల్ 8 ఫోన్‌ల తయారీని ప్రారంభించే ప్రణాళికలను ప్రకటించింది. ఈ క్రమంలో భారతీయ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ డిక్సన్ టెక్నాలజీస్‌తో పాటు.. భారత్ ఎఫ్ఐహెచ్, తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్‌తో గూగుల్ చర్చలు జరుపుతోందని సమాచారం. అలాగే.. మరో దిగ్గజ సంస్థ యాపిల్ సైతం ఐఫోన్ 15 సిరీస్ విషయంలో మేక్ ఇన్ ఇండియా దిశగా అడుగులు వేసిన విషయం కూడా తెలిసిందే.

## సీఎం కేసీఆర్ బస్సులో తనిఖీలు..



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా జరిగేందుకు ఎన్నికల కమిషన్ అన్ని చర్యలు తీసుకుంటోంది. ఎంతటివారి వాహనాన్ని అయినా అధికారులు ఆపి చెక్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం కొత్తగూడెంలో బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభ కోసం వచ్చిన సీఎం కేసీఆర్ ప్రయాణించే ప్రగతిపథం వాహనాన్ని ఎన్నికల అధికారులు తనిఖీ చేశారు. ఇటీవలే మంత్రి కేటీఆర్‌తో పాటు హోం మంత్రి మహమూద్ అలీల వాహనాలను కూడా ఎన్నికల అధికారులు తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం వాహనం తనఖీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏదైనా సమాచారం మేరకు సీఎం బస్సును తనిఖీ చేశారా రొటీన్ చెకింగ్‌లో భాగంగా చేశారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## ఈ రాత్రికే బీజేపీ తుది జాబితా



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రాత్రికి బీజేపీ తన తుది జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. 20 నుంచి 23 స్థానాలతో బీజేపీ తుది జాబితాను విడుదల చేసే అవకాశాలు కనబడుతున్నాయి. బీజేపీ తుది జాబితాను రాష్ట్ర నాయకత్వమే ప్రకటించే చాన్స్ ఉంది. అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తయినట్లు సమాచారం. మరొకవైపు ఈ నెల 12 లేదా 13న మేనిఫెస్టోను బీజేపీ విడుదల చేసే అవకాశం ఉంది.

## మంత్రి సబిత గన్‌మెన్ ఆత్మహత్య



తెలంగాణ వీణ , హైదరాబాద్ : మంత్రి సబితా ఇంద్రారెడ్డి గన్‌మెన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గన్‌తో కాల్చుకుని ఫాజిల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనా స్థలాన్ని మంత్రి సబితా పరిశీలించారు.ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనపై వెస్ట్ జోన్ డీసీపీ జోయెల్ డేవిస్ మీడియాతో మాట్లాడుతూ, ఫాజిల్ ఉదయం ఆరుగంటలకు గన్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, ప్రాథమిక దర్యాప్తులో ఆర్థిక సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందన్నారు. కూతురితో మాట్లాడిన తర్వాత పిస్తోల్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ తెలిపారు

## టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో మరో అరెస్ట్



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణలో సంచలనం సృష్టించిన టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో తాజాగా మరొకరు అరెస్ట్ అయ్యారు. న్యూజిలాండ్ నుంచి వచ్చిన వ్యక్తిని సీసీఎస్/సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటి వరకూ ఈ కేసులో అరెస్ట్ అయిన వారి సంఖ్య 100 మందికి చేరింది.సిట్ అధికారులు అరెస్ట్ చేసిన వారిలో అధిక మంది విద్యార్థులే ఉండటం గమనార్హం. వీరందరిపై ఐపీసీలోని 381, 409, 420, 411, 120 (బీ), 201తో పాటు ఐటీ యాక్ట్‌లోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# కేసీఆర్‌కు నేను ఎందుకు ఫేవర్‌గా ఉంటా: కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

తెలంగాణ వీణ , హైదరాబాద్ : బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో అన్ని సమస్యలకు కారణమే కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్నికల వ్యవస్థను కేసీఆర్ ఛిద్రం చేశారని అన్నారు. తెలంగాణలో హుజురాబాద్ ఫలితాలే మళ్లీ రిపీట్ అవుతాయని జోస్యం చెప్పారు. కాగా, కిషన్ రెడ్డి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వస్తే పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టే అవుతుంది. రుణమాఫీతో 30 శాతం మంది రైతులకు కూడా లాభం జరగలేదు. ఉస్మానియా ఆసుపత్రికి తాళాలు వేయాల్సిన దుస్థితి నెలకొంది. కేసీఆర్ సర్కార్ హయాంలో టీఎస్‌పీఎస్సీ పూర్తిగా విఫలమైంది. 17 పరీక్షలు వాయిదా పడ్డాయి. ఒక కుటుంబం చేతిలో ప్రజాస్వామ్యం బంధీగా ఉంది. ప్రజా ఆందోళనలను బీఆర్ఎస్ ప్రభుత్వం అణచివేసింది. సీఎం కేసీఆర్‌తో బహిరంగ చర్చకు నేను సిద్ధం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏం చేసిందో నేను చెబుతా.. తెలంగాణకు కేంద్రం ఏం చేయలేదో చెప్పే దమ్ము, ధైర్యం కేసీఆర్‌కు ఉందా? ప్రెస్ క్లబ్ అయినా పర్వాలేదు, అమరవీరుల స్థూపం వద్ద అయిన బహిరంగ చర్చకు సిద్ధమని నేను సవాల్ విసురుతున్నాను.



## మహిళా రిజర్వేషన్లపై కవిత మరో డిమాండ్.. కేంద్రానికి వార్నింగ్!

తెలంగాణ వీణ , హైదరాబాద్ : దేశంలో మహిళా రిజర్వేషన్లపై తెలంగాణ ఎమ్మెల్సీ, భారత్ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్లపై మరో పోరాటం చేస్తామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని 2024 సార్వత్రిక ఎన్నికల నుంచే అమలు చేయాలనే డిమాండ్‌తో మరో పోరాటానికి సిద్ధమవుతున్నట్లు కవిత స్పష్టం చేశారు. కాగా, తాజాగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో తాము చేసిన పోరాటానికి దిగి వచ్చిన కేంద్రం.. పార్లమెంట్ లో బిల్లును పాస్ చేసిందని చెప్పారు. చట్టంగా మారిన తర్వాత అమలు వాయిదా వేసే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. లేదంటే తాము కూడా న్యాయపోరాటం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## ఇదే గడ్డ సీఎం కేసీఆర్‌ను మూడు నెలలు నిద్ర పట్టకుండా చేసింది



తెలంగాణ వీణ , హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనను గద్దె దించడమే తన ముందున్న లక్ష్యమని కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడులో ముఖ్యకార్యకర్తలతో రాజగోపాల్‌రెడ్డి సమావేశమయ్యారు. దీనిలో భాగంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ' నేను పార్టీ మారినా కాంగ్రెస్‌లోకే వచ్చా. నా ఏకైక లక్ష్యం కేసీఆర్ నియంత పాలనను గద్దె దించడమే. ఒక ఎమ్మెల్యేని ఓడ కొట్టడానికి కేసీఆర్ ప్రభుత్వం యంత్రాంగం వందమంది ఎమ్మెల్యేలను తీసుకొచ్చింది నిజం కాదా?,మునుగోడు నియోజకవర్గ సమస్యల గురించి అసెంబ్లీలో కొట్లాడిన తప్పిస్తే మునుగోడుగడ్డ ప్రజలు ఎక్కడ కూడా తలలించుకునేలా చేయలేదు. ఆనాడు ఎంపీగా నన్ను పార్లమెంటుకు పంపిస్తే తెలంగాణ గొంతు వినిపించి తెలంగాణ రాష్ట్రం తీసుకోరావడానికి కష్టపడ్డాం.కష్టపడి తెచ్చుకున్న తెలంగాణ ఒక కుటుంబ చేతిలో పోయింది.ఆ కుటుంబాన్ని గద్దె దించడానికి పోరాడుతున్నా. రాజ్‌గోపాల్‌రెడ్డికి ప్రజాబలం ఉంది. అధికారంలో ఉన్నా.. లేకపోయినా నా సొంత డబ్బులతో పేద ప్రజలకు సహాయం చేశా.రాజగోపాల్ రెడ్డి అంటే ప్రాణమిచ్చే వాళ్లు లక్ష మంది ఉన్నారు

# ఆసరా బంధువయ్యా.. నీకు వేల వేల దండాలయ్యా

తెలంగాణ వీణ , హైదరాబాద్ : సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా భావించి మానవీయ పాలనను అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు ఇలా ఒకటేమిటి అనేక పథకాలు అమలు చేస్తూ తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారు. అన్నింటిలో అత్యంత మానవీయ కోణంలో ఆలోచించి అమలు చేస్తున్న పథకం ఆసరా పింఛన్లు(Aasra Pensions). వయసు మీదపడి..కన్నబిడ్డల ఆదరణకు నోచుకోక తిప్పలు పడుతున్న వృద్ధులకు గత ప్రభుత్వాలు రెండు వందలు ఇస్తే..దానిని రెండు వేలకు పెంచి వారికి పెద్ద కొడుకులా మారాడు. ఏ కష్టం వచ్చినా చూసుకునే ఆప్తబంధువయ్యాడు






## బీఆర్ఎస్ నుంచి నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి సస్పెండ్

తెలంగాణ వీణ హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న జిల్లాలోని నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ఆమె భర్త ప్రేమ్ చందర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు వివరాలను వెల్లడించారు. ఇద్దరు కూడా పార్టీ నియమ నిబంధనలు ఉల్లంగించారని పేర్కొన్నారు.ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పనిచేయకపోగా, అవతలి పార్టీకి సహకరిస్తున్నారని చెప్పారు. ఇప్పటి నుంచి వాళ్లకు, పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. అదే సమయంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా



## ‘ఆంటీ’ అంటే.. ఎందుకు కోపం?

తెలంగాణ వీణ , సినిమా : అనసూయ భరద్వాజ్ గురించి తెలుగు ప్రేక్షకులకు తెలిసిందే. బుల్లితెరపై యాంకర్‌గా కెరీర్‌ని ప్రారంభించి.. వెండితెరపై దూసుకెళ్తోంది. నిడివిని పట్టించుకోకుండా.. విభిన్నమైన పాత్రలను పోషిస్తూ.. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా రంగస్థలం’లోని రంగమ్మత్త క్యారెక్టర్ అనసూయకు మంచి గుర్తింపుని తేవడంతో పాటు వరుస సినిమా అవకాశాలు వచ్చేలా చేసింది.అయితే అనసూయ మాత్రం సినిమా ఎంపిక విషయంలో ఆచుతూచి వ్యవహరిస్తోంది. కేవలం డబ్బు కోసమే కాకుండా..గుర్తింపు వచ్చే పాత్ర ఉంటేనే సినిమాలు ఒప్పుకుంటుంది. అందుకే మన దర్శకులు అనసూయ కోసం ప్రత్యేక పాత్రలను క్రియేట్ చేస్తున్నారు. ఇటీవల విడుదలైన పెదకాపు చిత్రంలోనూ.. అనసూయ మంచి పాత్ర పోషించింది. ప్రస్తుతం పుష్ప 2తో పాటు పలు సినిమాల్లోనూ నటిస్తోంది.



## ఆదిత్యతో డేటింగ్ రూమర్స్..

తెలంగాణ వీణ , సినిమా : బాలీవుడ్ భామ ఇటీవలే అనన్య పాండే ఇటీవలే తన పుట్టినరోజును జరుపుకున్నారు. తన రూమర్డ్ బాయ్‌ఫ్రెండ్ ఆదిత్య రాయ్ కపూర్‌తో కలిసి మాల్దీవుల్లో సెలబ్రేట్ చేసుకుంది. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. ఇద్దరు కలిసి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తూ వీడియోలో కనిపించారు. తాజాగా ఇండియాకు తిరిగొచ్చిన భామ కాఫీ విత్ కరణ్ షోకు హాజరైంది. మరో నటి సారా అలీ ఖాన్‌తో కలిసి పాల్గొంది. తాజాగా ఈ షోకు సంబంధించిన ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేశారు. అయితే ఈ షోలో పాల్గొన్న సారా అలీ ఖాన్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఈ షోలో పాల్గొన్న సారాను కరణ్ ఆసక్తిక ప్రశ్న వేశారు. ప్రస్తుతం అనన్య పాండే వద్ద ఉన్న వస్తువు ఏంటి? అని అడిగారు. దీనికి సారా స్పందిస్తూ 'ది నైట్ మేనేజర్' అంటూ సమాధానమిచ్చింది. అయితే ఇది విన్న అనన్య తెగ సిగ్గు పడిపోయింది.

## గుంటూరు కారం ఫస్ట్ సాంగ్..

తెలంగాణ వీణ , సినిమా : టాలీవుడ్ ప్రిన్స్ మహేశ్ బాబు అభిమానుల జాతర నేటి నుంచి మొదలైంది. తాజాగా గుంటూరు కారం సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో వచ్చింది. నిజానికి ఈ ప్రోమో ముందే లీక్ అయింది. కొన్ని సెకెండ్ల బిట్ బయటకు వచ్చేసింది. అఫీషియల్‌గా విడుదలైన సాంగ్ ప్రోమోను వింటే మహేశ్ ఫ్యాన్స్‌కు డబుల్ మసాలా బిర్యానీనే అనేలా ఉంది. తమన్-త్రివిక్రమ్ కాంబోలో మ్యూజిక్ ఎలా ఉటుందో ప్రత్యేక చెప్పాల్సిన అవసరం లేదు. వారిద్దిరి కాంబినేషన్‌లో వచ్చిన ప్రతి సినిమా మ్యూజికల్ సెన్సేషన్ అని తెలిసిందే. ' ఎ దురొచ్చే గాలి..ఎగరేస్తున్నా చొక్కాపై గుండీ..' అంటూ మొదలైన సాంగ్‌లో.. బిరియానీ, మసాలా లాంటి మాస్ పదాలు ఉన్నాయి. అయితే ఇది జస్ట్ ట్రాక్ బీట్ మాత్రమే.. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ సాంగ్ నవంబర్ 7న విడుదల కానుంది. ప్రోమో కొన్ని సెకన్లు మాత్రమే ఉన్నా తమన్ మ్యూజిక్ దుమ్మేలే పాడు అని చెప్పవచ్చు. మంచి మసాలా బిర్యానీ తింటూ సాంగ్‌ను ఎంజాయ్ చేయవచ్చని నెటిజన్ల నుంచి కామెంట్లు వస్తున్నాయి. సంక్రాంతి కానుకగా జనవరి 12న గుంటూరు కారం విడుదల కానుంది.





## బిగ్ బాస్ ఎలిమినేషన్.. టేస్టీ తేజకు రిటర్న్ గిఫ్ట్..

తెలంగాణ వీణ , సినిమా : మూడో వారంలో దామిని.. నాలుగో వారంలో రతిక.. ఐదో వారంలో శుభ శ్రీ.. ఆరో వారంలో నయని.. ఏడో వారంలో పూజా.. ఎనిమిదో వారంలో సందీప్.. ఇలా మూడో వారం నుంచి ఎనిమిదవ వారం వరకు వరుసగా తేజా ఎవర్ని నామినేట్ చేస్తే వాళ్లు ఎలిమినేట్ అయిపోతూ వస్తున్నారు. అయితే వరుసగా అందర్ని బయటకు పంపిన తేజ.. ఇప్పుడు తనే బయటకు వచ్చేశాడు. అయితే ఇప్పటికీ అధికారికంగా తెలియదు.. కానీ సోషల్ మీడియాలో మాత్రం తేజ ఎలిమినేట్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. బిగ్‌బాస్ హౌస్ నుంచి ఈ వారం నామినేషన్‌లో శివాజీ, గౌతమ్, ప్రశాంత్, అశ్విని మినహా మిగతా అందరూ ఉన్నారు. ప్రతి వారం మాదిరే ఈ వారంలో కూడా శోభా ఎలిమినేట్ అవతుందని అందరూ భావిస్తున్న సమయంలో ఆమె కెప్టెన్ కావడంతో సస్పెన్స్ మొదలైంది. కెప్టెన్ పేరుతో శోభ సేవ్ అయితే.. టేస్టీ తేజ ఎలిమినేట్ కావడం దాదాపు గ్యారెంటీ అని తెలుస్తోంది. దీంతో తేజ గురించి పలు మీమ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటిని ఆట సందీప్ షేర్ చేశాడు.

## కోహ్లీ బర్త్ డే... అనుష్క ఎలా విష్ చేసిందంటే.!

తెలంగాణ వీణ , క్రీడలు : బర్త్ డే బాయ్ విరాట్ కోహ్లీకి అభిమానులు, క్రికెట్ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రోజు 35 వ బర్త్ డే జరుపుకుంటున్న కోహ్లీకి సోషల్ మీడియా వేదికగా చాలా మంది విషెస్ చెబుతున్నారు. కోహ్లీతో తమకున్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా పోస్ట్ లు పెడుతున్నారు. కోహ్లీ సతీమణి, ప్రముఖ హీరోయిన్ అనుష్క శర్మ కూడా ఇన్ స్టా వేదికగా భర్తకు విషెస్ తెలిపింది. సంప్రదాయబద్ధంగా పుట్టిన రోజు శుభాకాంక్షలనే మాట వాడకుండా భావోద్వేగపు పోస్ట్ పెట్టింది. క్రికెటర్ గా కోహ్లీ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ.. అతడిపై తనకున్న ప్రేమకు అక్షరరూపమిచ్చింది. తన జీవితంలో కోహ్లీ ప్రాముఖ్యతను చాటిచెబుతూ.. జీవితమంతా తననే ప్రేమిస్తానంటూ అనుష్క ఇన్ స్టా లో పోస్ట్ చేసింది. తామిద్దరూ కలిసి ఉన్న ఫొటోను యాడ్ చేసింది. కోహ్లీ నిజంగా అసాధారణమైన వ్యక్తి అని కితాబిచ్చింది. కొడుకుగా, భర్తగా, తండ్రిగా.. అన్ని పాత్రలలోనూ అసాధారణమేనంటూ పొగిడింది. ఈ జన్మంతా.. ఆ తర్వాత కూడా నీపై నాకున్న ప్రేమకు అంతులేదంటూ అనుష్క పేర్కొంది.





## కోహ్లీకి బర్త్ డే విషెస్ చెప్పిన వీరేంద్ర సెహ్వాగ్

తెలంగాణ వీణ , క్రీడలు : కళ్లలో కోటి కలలతో మైదానంలోకి అడుగుపెట్టే ఆ యువకుడు బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తాడని.. రక్తంలో హిమోగ్లోబిన్ తరహాలో ఆయన నరనరాల్లో సెంచరీ పరుగులు పెడుతుందని విరాట్ కోహ్లీ గురించి మాజీ క్రికెటర్, ఎంపీ వీరేంద్ర సెహ్వాగ్ పొగడ్తల వర్షం కురిపించాడు. నేడు కోహ్లీ పుట్టిన రోజు కావడంతో ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు చెప్పాడు. కోహ్లీ దూకుడు గురించి పక్కనే ఉండి చూసిన వ్యక్తిగా మైదానంలో ఎలా ఉంటాడో ఈ సందర్భంగా వివరించాడు. ఆటలో ఎత్తుపల్లాలు సహజమేనని చెబుతూ కోహ్లీలో మాత్రం ఆ ఇంటెన్సిటీ ఏమాత్రం తగ్గలేదని కితాబిచ్చాడు. కోహ్లీ పరుగుల దాహం ఎప్పటికీ తీరేదికాదని తెలిపాడు. ఆటపై అతడికున్న ఫ్యాషన్, మైదానంలో చేసే హార్డ్ వర్క్ కు తోడు అతడి టాలెంట్ గేమ్ ను శాసిస్తాయని ప్రశంసించాడు.



## అంతా నావల్లే.. ప్రపంచకప్ నుంచి ఇంటికి

తెలంగాణ వీణ , క్రీడలు : ఆస్ట్రేలియాతో గతరాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచకప్ మ్యాచ్‌లో ఓడిన ఇంగ్లండ్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆసీస్ చేతిలో చివరి వరకు పోరాడి ఓడిన డిఫెండింగ్ చాంపియన్స్ ఈ ప్రపంచకప్‌లో అత్యంత ఘోర పరాజయాలు చవిచూసింది. ఇప్పటి వరకు ఏడు మ్యాచ్‌లు ఆడిన ఇంగ్లిష్ జట్టు కేవలం ఒక్క మ్యాచ్‌లోనే విజయం సాధించి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఈ దారుణ పరాజయాలపై ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ మాట్లాడుతూ.. తాను ఫామ్ కోల్పోవడం జట్టుకు చేటు చేసిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ టోర్నీలో బట్లర్ ఒక్క మ్యాచ్‌లోనూ అర్ధ సెంచరీ చేయలేకపోయాడు. అంతేకాదు, గత ఐదు మ్యాచుల్లో ఇంగ్లండ్ రెండుసార్లు మాత్రమే 200కుపైగా పరుగులు సాధించింది.

## హైదరాబాద్ ఆఫ్ మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించిన సచిన్

తెలంగాణ వీణ , క్రీడలు : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ ఉదయం నిర్వహించిన ‘హైదరాబాద్ ఆఫ్ మారథాన్’కు టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 20కే, 10కే, 5కే విభాగాల్లో నిర్వహించిన ఈ మారథాన్‌లో బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపీచంద్ కూడా పాల్గొన్నాడు. ఈ మారథాన్‌లో వయసుతో పనిలేకుండా దాదాపు 8 వేల మంది రన్నర్లు పాల్గొన్నారు. ఉదయం 5.15 గంటలకే 21.1కే రన్ ప్రారంభం కాగా, ఆ తర్వాత 10కే, 5కే రన్ ప్రారంభమయ్యాయి. ఏజెస్ ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాండ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మారథాన్ కార్యక్రమానికి దాని బ్రాండ్ అంబాసిడర్ అయిన సచిన్ టెండూల్కర్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించాడు.

